18

# దాన్ని ఆలాగున చేసికొన్న సంఘం, 2

## (3:14-22)

సంఘం పరిపూర్ణంగా ఉండాలని నేను కోరతాను, నీవు కోరవా? దేవుని పక్షంగా, సంఘం ఏ విధమైన కళంకం లేని పరలోకపు నమూనా. మానవపరంగా, సంఘము సమస్యలతో నిండి ఉంటుంది – ఎందుకంటే, అది జనులతో నిండింది, జనులకు సమస్యలుంటాయి. ఈ వాస్తవం నన్ను సంకటంలో ఉంచుతుంది, సంఘపు అపరిపూర్ణతలను వారు దాస్తారు. ఇవి కొందరిని ఎంతగా బాధిస్తాయంటే, వారు సంఘాన్ని విడిచి వెళ్లతారు.

సంఘ లోపముల విషయంలో ప్రభువు ఎల్లప్పుడు నేరుగానే సంధిస్తారు. ఏడు సంఘాల ఉత్తరాలను మనం చదవడంలో, సంగతులను బయలుపరచదానికి యేసు వెనుకాడలేదని మనం చూచాం. దేవుని కొరకైన తమ ప్రేమను సంఘాలు కోల్పోయే అవకాశముంది (2:4), భక్తిహీనమైన జీవితాలు జీవించే అవకాశముంది (2:14, 15, 20), కడకు కపటంతో కూడి ఉండే అవకాశం కూడ ఉంది (3:1, 2).

నీవు తన యింటికి వస్తున్నట్టు ముందుగా హెచ్చరిక చేయకుండగనే ఆ యింటిని దర్శించినట్టు ఏడు సంఘాలకు రాసిన ఉత్తరాలను చదవడం. తన యింటిని ఒక స్త్రీ ఎలా చూడాలని నిన్ను కోరుకుంటుందో దానికి భిన్నంగానే నీవు ఆ యింటిని కనుగొనవచ్చు. పాత పేపర్ల గుట్టలు, వారపత్రికలు, చెల్లాచెదురుగా ఉన్న ఆట వస్తువులు, నేలమీద పడిన బట్టలు, ఎంగిలి కంచాలు, సగం తాగిపెట్టిన డ్రింకులు, ఒక మూలన పోగుచేయబడిన కసువు – అది యింటి పరిస్థితి.[1]

ఆయా స్థానిక సంఘాల్లోని పాపాన్ని ప్రభువు అంగీకరించకపోయినా, మారుమనస్సు పొందుడని వారిని హెచ్చరించినా – ఆయన వారిని యింకా ప్రేమిస్తున్నాడని మనం గ్రహించాలి. లవొదికయ సంఘంలో కంటె వేరెక్కడను ఈ విషయం అంత విదితమై యుండదు. ఆ స్థానిక సంఘంలోని సభ్యులను గూర్చి మంచి చెప్పడానికి యేసుకు ఏమీ లేదు, కాని ఆయన వారిని యింకను ప్రేమిస్తునే ఉన్నారు (3:19). అదేవిధంగా, దాని లోపములన్నిటితో పాటు నీవు, నేను సంఘాన్ని ప్రేమిస్తూ ఉండాలి. తన లోపములతో ఉన్న సంఘాన్ని మనం ప్రేమించ నేర్చుకొనకుంటే, మనం దాన్ని ఎన్నడూ ప్రేమించలేం ఎందుకంటె దానికి లోపాలున్నాయి, లోపాలు ఎప్పుడైనా ఉంటాయి.

## రివ్యూ (అవలోకనము) (3:14-17)

మన గత పాఠంలో, లవొదికయ సంఘపు ఉత్తరాన్ని మనం చదువనారంభించాం. ఆ పట్టణ పౌరుల మూడు వర్ణనలను మనం గుర్తించాం: (1) *ధన సమృద్ధిగలవారు:* చిన్న ఆసియా అంతటిలో లవొదికయ మిక్కిలి ధనిక వర్గం గలదనవచ్చు. (2) *ఆరోగ్యవంతమైనది:* సమీపముననున్న వైద్య కేంద్రం ప్రఖ్యాతిగాంచిన కాటుకను తయారు చేస్తుంది. (3) *బాగుగా దుస్తులు ధరించుకుంది:* మిక్కిలి విలువైన నల్లని ఉన్నితో వస్త్రాల తయారీ జరుగుతుంది. (చార్టును చూడు.) ఆ పట్టణపు పౌరుల తత్వం ఈ క్రింది విధంగా వర్ణింపవచ్చు, "మాకు ఏ కొదువలేదు. మేము స్వయం సమృద్ధి గలవారమైయున్నాం!"

"ఆమేన్ అనువాడును నమ్మకమైన సత్య సాక్షియునై" యున్నట్టు యేసు తన్నుతాను గుర్తింపచేసికొన్నట్టు మనం చూద్దాం (14బి వ.) – ఉన్న సంగతులు ఉన్నట్టుగానే చూడగలవారును, తాను కట్టిన మదింపు విషయంలో నమ్మదగినవాడును అని చెప్పారు. లవొదికయలోని క్రైస్తవులను ఆయన ఎలా లెక్క కట్టారు? వారు "వెచ్చగానైనా, చల్లగానైనా" లేక "నులివెచ్చగానున్నట్టు" ఆయన తెలిపారు (15, 16 వచ.). ఆ పరిస్థితి ఆయన్ను బాధించింది! వారు "చల్లగానున్నా" (పూర్తిగా) బాగుండేది, "వెచ్చగానున్నా" (పూర్తిగా) బాగుండేది. నులివెచ్చగానుండడమే ఆయనకు యిష్టం లేకుండాపోయింది (15 వ.).

ఒకప్పుడు, యిద్దరు బాలురు ఒక చిన్న ఎరుపు వేగన్ (సామానుల బండి)తో ఆడుకొంటున్నారు. ఒక బాలుడు మరొకని లాగుతున్నాడు. వేగన్‌లో ఉన్న బాలుడు తన కాళ్లను క్రిందకు జారవేసి ఈడ్చుకొంటూ వస్తున్నాడు. చివరిగా, ఆ వేగన్‌ను లాగుతున్న బాలుడు ఆగి, లోపల ఉన్నవాడితో యిలా అన్నాడు: "నీవు లోపలికైనా రా, లేకుంటే బయటికైనా వెళ్లు, కానీ నీ కాళ్లు ఈడ్చుకొంటూ రావడం మాను[2] – ఎందుకంటె నీవు నన్ను అలసట చెందేలా చేస్తున్నావు!"

లవొదికయ సంఘం నులివెచ్చగా ఉండడం కంటె చల్లగా ఉండడమే మేలని యేసు తెలిపారు. ఎందుకంటే (1) చల్లగా ఉండడం ఎక్కువ యథార్థంగా ఉండడమౌతుంది, (2) నులివెచ్చగా ఉన్నవానికంటె చల్లగా ఉన్నవానిని మార్చడం సులభం, మరియు (3) నులివెచ్చగానున్నవారు బాధించునంతగా చల్లగానున్నవారు సంఘాన్ని బాధించరు.

లవొదికయలోని సంఘం ఆ పట్టణం యొక్క స్వభావాన్ని ఆస్వాదించింది. వచనం 17బి యిలా అంటుంది, "– నేను ధనవంతుడను, ధనవృద్ధి చేసియున్నాను, నాకేమియు కొదువలేదని చెప్పుకొనుచున్నావు." అలక్ష్యమే సుగుణమని వారు భావించారు! మనుష్యులు తమ ప్రయాసలో అలసట పొందుతుంటారు, యితరులు దాన్ని పొగడ్తగా తీసికొంటారు; ప్రేక్షకులు క్రీడల పోటీలను చూచి ఉల్లాసపడిపోతారు. వారిని "అభిమానులు" అంటారు; అయితే మత విషయంలో అధికమైన ఆసక్తిని కనపరచడం రుచిలేని తనంగా అనేకులు ఆలోచిస్తారు.

నులివెచ్చని తనాన్ని సంఘంలో "ట్రాయ్ గుర్రం" అని ఒకతను పిలిచాడు. "ట్రోజన్ హార్స్" ఈ ప్రయోగం గ్రీకులు – ట్రాయ్‌వారు జరిగించిన యుద్ధంనుండి వచ్చింది.[3]

అందులో చిన్న ఆసియాలో వాయవ్య దిశలోనున్న ట్రాయ్ అనే పట్టణాన్ని గ్రీకులు ముట్టడించడంనుండి వచ్చింది. గొప్ప కొయ్య గుర్రాన్ని ట్రాయ్ పట్టణస్థులకు బహుకరించాలనే భావన Ulysses[4] (యులిస్సెస్)కు వచ్చినప్పుడు ఈ సంఘర్షణ స్తంభించిన స్థితికి చేరుకుంది. ట్రాయ్ రాజకుమార్తెయైన Cassandra "గ్రీకులు బహుమానాలు యిచ్చేటప్పుడు కూడ నేను భయపడుతున్నాను" అని చెప్పి, ఆ బహుమానాన్ని నిరాకరించుమని మనవి చేసికొంది. Cassandra సలహా అలక్ష్యం చేయబడి, బహుమానంగా యివ్వబడిన ఆ గుర్రాన్ని పట్టణంలోనికి లాగించారు. ఆ రాత్రి, గ్రీకు సైనికులు గుర్రంలోనుండి వెలుపలికి వచ్చి, పట్టణపు గవునులను తెరచి, గ్రీకు సైన్యాన్ని లోపలికి రప్పించారు. ట్రాయ్‌వారు కొట్టబడ్డారు, పట్టణం నాశనం చేయబడింది.

నులివెచ్చని తనం "ట్రాయ్ గుర్రం" అని ఎందుకు పిలువబడిందంటే, దానిని మనం సహించాం. అది అపాయకరంగా ఎంచబడలేదు ఎందుకంటె, అది ప్రభువు పనిని చురుకుగా వ్యతిరేకించలేదు సరిగదా, స్నేహితుడుగా ఉన్నట్టు నటన చేసింది. సాతాను హద్దులలోనికి ద్వారం తెరిచే ప్రమాదం నులివెచ్చని తనానికి ఉందని మనం ఎరగాలి. అది సంఘ నాశనానికి దారితీయవచ్చు. అది యేసును బాధించింది, అది మనలను కూడ బాధించాలి. నులివెచ్చని తనం లవొదికయులను "దౌర్భాగ్యుడవును, దిక్కుమాలినవాడవును దరిద్రుడవును గ్రుడ్డివాడవును దిగంబరుడవునై" యున్నట్టు చేసింది (17ఎ వ.). వారి స్థితికిని, స్వస్థతకును క్రింద చార్టు చూడు.

## నివారణ (3:18, 19బి)

లవొదికయలోని సంఘము యొక్క ఆత్మ సంబంధమైన స్థితి తీవ్రమయ్యిందే గాని నిస్సహాయమైనది కాదు. యేసు యిలా అన్నారు:

> నీవు ధనవృద్ధి చేసికొనునట్లు అగ్నిలో పుటమువేయబడిన బంగారమును, నీ దిసమొల సిగ్గు[5] కనబడకుండునట్లు ధరించుకొనుటకు తెల్లని వస్త్రములను, నీకు దృష్టికలుగునట్లు నీ కన్నులకు కాటుకను నాయొద్ద[6] కొనుమని నీకు బుద్ధి చెప్పుచున్నాను[7] (18 వ.).

| పట్టణము, (& సంఘము) | స్థితి (17 వ.) | నివారణ (18 వ.) |
|---|---|---|
| ధన సమృద్ధిగలది (బ్యాంకింగ్) | దరిద్రుడు | పుటమువేయబడిన బంగారం |
| వైద్య కేంద్రం (కండ్లపై ఎక్కువ శ్రద్ధచూపు) | గ్రుడ్డివాడు | తెల్లని వస్త్రము |
| వస్త్ర పరిశ్రమ (నల్లటి ఉన్ని) | దిగంబరి | కన్నులకు కాటుక |

అస్థిరమైన ధనమునందు నమ్మికయుంచడానికి బదులు, ప్రభువు వద్దనుండి మాత్రమే

లభించే నిజమైన ధనమును వారు కోరవలసియుంటారు: "అగ్నిలో పుటము వేయబడిన బంగారము"[8] వారిని ఆత్మ సంబంధంగా ధనవంతులను చేయడానికి. కొండమీద ప్రసంగంలో యేసు యిలా చెప్పారు:

> భూమిమీద మీకొరకు ధనమును కూర్చుకొనవద్దు; ఇక్కడ చిమ్మెటయు, తుప్పును తినివేయును, దొంగలు కన్నమువేసి దొంగిలెదరు. పరలోకమందు మీకొరకు ధనమును కూర్చుకొనుడి; అచ్చట చిమ్మెటయైనను, తుప్పైనను దాని తినివేయదు, దొంగలు కన్నమువేసి దొంగిలరు (మత్తయి 6:19, 20).[9]

అందమైన వారి నల్లటి దుస్తులు చాలునవైయుంటాయని ఆలోచించడానికి బదులు, తాము ధరించడానికి గాను వారికి "తెల్లని వస్త్రము" కావలసియుంటుంది. ఇది ఆత్మ సంబంధంగా కనబడకుండ ఉండడానికి. తెల్లని (పవిత్రమైన) వస్త్రములు అనే సింబాలిజం ప్రకటన గ్రంథంలో రెండు విషయాలను నొక్కి చెప్పుతుంది: (1) "తెల్లని వస్త్రములు ధరించుకున్నవారు" (7:13), "గొఱ్ఱెపిల్ల రక్తములో తమ వస్త్రములను ఉదుకుకొని వాటిని తెలుపు చేసికొన్నవారు" (7:14). తెల్లని వస్త్రములు ధరించుకోగోరితే, లవొదికయలోని క్రైస్తవులు తమయందు కాక యేసుపై వారు ఆధారపడవలసి ఉంటుంది. (2) 19:8లో క్రీస్తు యొక్క పెండ్లి కుమార్తె "ప్రకాశములును నిర్మలములునైన సన్నపు నారబట్టలు ఆమెకియ్యబడెను"[10] "అవి పరిశుద్ధుల నీతి క్రియలు" అని చెప్పబడ్డాయి. వారు తెల్లని వస్త్రములు ధరించాలంటే, దేవుని పిల్లలు జీవించవలసినట్టు వారు జీవింపవలసి ఉంటుంది.

ఫ్రిగియుల కంటి చూర్ణముపై ఆధారపడడానికి బదులు, జీవితం నిజంగా ఏమై ఉందో దాని అలా చూడగలగడానికి గాను వారి కండ్లకు పరలోకపు "కాటుకను" వారు కోరవలసినవారైయున్నారు.[11] దేవుని వాక్యాన్ని చదవడం ద్వారాను ఆయన చిత్తానికి లోబడడం ద్వారాను పొందగలిగే నూతన అవలోకనము వారికి అవసరమైయుంటుంది.

18వ వచనంలో "కొనుమని" యేసు హెచ్చరికలోని మాటను గమనించు. "అగ్నిలో పుటమువేయబడిన బంగారమును, ... తెల్లని వస్త్రములను, ... కాటుకను నాయొద్ద కొనుమని నీకు బుద్ధి చెప్పుచున్నాను." యేసు ప్రస్తావించిన ఆత్మ సంబంధమైన వస్తువులను మనం కొనలేం లేక సంపాదించలేం. అయితే అవి తప్పక కొంత[12] ఖరీదు ఔతాయి; దాని వెల చెల్లించవలసి ఉంటుంది. లవొదికయులు తమ అలక్ష్యాన్ని, తమకు తామే చాలిన స్థితిని, తమ గర్వాన్ని వదులుకోవలసియుంటుంది!

తమ స్వభావాన్ని మార్చుకొని, తమ ఉత్సాహాన్ని తిరిగి వెలిగించుకోవలసిన అవసర ముందని యేసు నొక్కి చెప్పారు: "నీవు ఆసక్తి కలిగి[13] మారుమనస్సు పొందుము"[14] (19బి వ.)! "వెచ్చగా" అని తర్జుమా చేయబడిన పదంనుండే "ఆసక్తి" అనేది వచ్చింది, 15, 16 వచనాలలో నులివెచ్చని స్థితికంటె ప్రభువు చల్లని స్థితియే ఎన్నుకున్నారు (3:15), కాని ఆయన ప్రజలు నిజంగా మండుతూ ఉండాలని ఆయన కోర్కె! నులివెచ్చని క్రైస్తవుడును, చల్లగానున్న అవిశ్వాసియు నశించిపోతారు; తీవ్రంగా ఉన్న దేవుని బిడ్డయే దీవించబడతాడు!

## హేతువు (3:19ఎ, 20)

యేసు గాయపరచే భాషను ఎంతగా ఉపయోగించారంటే, ఆయన తమ్మును ద్వేషిస్తున్నారనే తీర్మానానికి లవొదికయ సంఘం వచ్చి చేరుకున్నట్టుంది. గనుక వెంటనే ఆయన యిలా అన్నారు: "నేను[15] ప్రేమించువారినందరిని గద్దించి శిక్షించుచున్నాను" (19ఎ వ.). గద్దింపును, దిద్దుటను కొందరు శత్రుత్వానికి సమం చేస్తారు, కాని దైవికమైన క్రమశిక్షణ ప్రేమను వ్యక్తపరచుటయై ఉంది. హెబ్రీ గ్రంథ రచయిత యిలా గుర్తించాడు, "ప్రభువు తాను ప్రేమించువానిని[16] శిక్షించి తాను స్వీకరించు ప్రతి కుమారుని దండించును" (హెబ్రీ. 12:6).[17] ఒకని ఆత్మకు అపాయం కలిగించే తప్పును చూచియు మౌనంగా ఉండడం ప్రేమకు సూచన కాదు, అది ప్రేమలేక పోవడమే.

వారి పట్ల తన ప్రేమను వ్యక్తపరచుచు, లవొదికయ క్రైస్తవులకు లేఖనాల్లో బహు ఆకర్షణీయమైన ఆహ్వానాన్ని యేసు యిచ్చారు: "ఇదిగో నేను తలుపునొద్ద నిలుచుండి తట్టుచున్నాను.[18] ఎవడైనను నా స్వరము విని తలుపుతీసిన యెడల, నేను అతనియొద్దకు వచ్చి అతనితో నేనును,[19] నాతోకూడ అతడును భోజనము[20] చేయుదుము" (20 వ.).

ఈ మాటలు లవొదికయులను దిగ్భ్రమలో పడవేసియుండవచ్చు, ఎందుకంటె వారి హృదయాల్లోనుండి, జీవితాల్లోనుండి ఆయనను బయటికి నెట్టివేశారన్న సంగతిని ఆయన వారికి బయలుపరచారు. వారు అలా చేసిన సంగతి వారు ఎరుగకయే పోయి ఉండవచ్చు. ఇది మనలో ఎవనికైనా సంభవింపవచ్చు, ప్రత్యేకించి ప్రభువుకు మనలను సమర్పించుకునే విషయంలో ఆత్మ సంతృప్తి గలవారమైనట్టయితే.

అదే సమయంలో, యేసు మాటలు లవొదికయులను ప్రోత్సహించి కూడ ఉండవచ్చు, ఎందుకంటె వారితో తనకు సన్నిహితమైన బాంధవ్యం కావాలని ఆయన కోరుతున్నాడు గనుక. ఆ దినాల్లో (నేడు కూడ సహజంగా అది నిజమైయుంటుంది), ఒకనితో భోజనం చేయడమంటే, తనతో సహవాసం కలిగియున్నట్టే.[21] ఆయన యొద్దకును ఆయన మార్గానికిని ఈ క్రైస్తవులు వచ్చినట్టయితే – వారి సహవాసము పునరుద్ధరింపబడగలదని ప్రభువువారి ఉత్తరం సూచిస్తుంది.

ఇలా జరగాలని ప్రభువు ఎంత కోరుకున్నా, తన మార్గాన్ని వారి జీవితాల్లోనికి బలవంతం చేయడు; ఎవని హృదయ ద్వారాన్ని ఆయన పగులగొట్టడు. కాని, ద్వారమునకు వెలుపల శాంతంలో వేచియున్నాడు. ఎవరిని బలవంతం చేయడు. నిర్ణయం వారిదే.[22]

"లోకమునకు వెలుగు" పేరుతో హోల్మన్ హంట్ క్రీస్తు తలుపునొద్ద ఉన్నట్టు బహు ప్రసిద్ధిగాంచిన చిత్రాన్ని వేశాడు. ఆ పటంలో, తన చేతిలో దీపం పెట్టుకొని యేసు తలుపునొద్ద నిలిచియుంటాడు. ఆ తలుపు ఎంతదాకా మూయబడిందంటే, ఒకరకమైన తీగె పెరిగేవరకు. అయినా, క్రీస్తు ఓపికతో తట్టుతునే ఉన్నారు. హంట్ ఆ పెయింటింగ్ ముగించినప్పుడు, దాన్ని చూసిన ఒక స్నేహితుడున్నాడు. తన స్నేహితుడు ఆ పటాన్ని స్టడీ చేసి, "కాని ఈ పటం ఇంకా ముగియలేదు తలుపుకు వెలుపల గడియ పెట్టడం మరచిపోయావు" అని చెప్పాడట. "కావాలని దాన్ని ఆ వైపు పెట్టాను. చూడు, తలుపు మానవ హృదయం – హృదయం లోపలినుండి మాత్రమే తెరువబడుతుంది" అని Mr. హంట్ అన్నాడు.

## ఫలితము (3:21, 22)

ఆత్మ సంబంధమైన పని చేయని తనాన్ని లవొదికయ సంఘం జయించినట్టయితే, ఆశ్చర్యకరమైన దీవెనలు ముందున్నాయి. యేసు యిలా అన్నారు, "నేను జయించి నా తండ్రితో కూడ ఆయన సింహాసనమునందు కూర్చుండియున్న ప్రకారము జయించు వానిని[23] నాతో కూడ నా సింహాసనమునందు కూర్చుండనిచ్చెదను"[24] (21 వ.). యేసుతో ఆయన సింహాసనము మీద కూర్చుండేది ఆయనతో ఏలడానికి![25] లవొదికయలో ఉన్నవారు ఆ పట్టణపు పౌరులైయుండడం గౌరవంగా తలంచేవారు, అట్లుండగా, యేసుతో ఆయన సింహాసనం మీద కూర్చుండడం ఎంత ఘనంగా ఎంచబడుతుందో!

మరోసారి, వ్యక్తిగతమైన వర్తింపు చేసికోమని యేసు కోరతారు: "సంఘములతో **ఆత్మ** చెప్పుచున్న మాట చెవిగలవాడు వినునుగాక" (22 వ.).

## ముగింపు

ఏడు సంఘాల ఉత్తరాల యొక్క మన స్టడీ ముగింపుకు వస్తుండగా, 3:20–22లోని యేసు మాటలతో కంటె శ్రేష్ఠమైన మార్గం నేను ఊహించలేకపోతున్నాను. ఈ మాటలు లవొదికయ సంఘపు ఉత్తరానికి మాత్రమే తగినవై యుండక, ఉత్తరాలన్నిటికిని తగిన ముగింపును కూడ అవి యిస్తాయి:

> ఇదిగో నేను తలుపునొద్ద నిలుచుండి తట్టుచున్నాను. ఎవడైనను నా స్వరము విని తలుపుతీసిన యెడల, నేను అతనియొద్దకు వచ్చి అతనితో నేనును, నాతో కూడ అతడును భోజనము చేయుదుము. నేను జయించి నా తండ్రితో కూడ ఆయన సింహాసనమునందు కూర్చుండియున్న ప్రకారము జయించువానిని నాతో కూడ నా సింహాసనమునందు కూర్చుండనిచ్చెదను. సంఘములతో **ఆత్మ** చెప్పుచున్న మాట చెవిగలవాడు వినునుగాక.

యేసు యొక్క ఆహ్వానము మరియు ఆయన వాగ్దానము స్థానిక సంఘానికి సంబంధించినవి కావు, వ్యక్తిగతమైనవే: "ఎవడైనను నా స్వరము విని … జయించువానిని …" యేసు తన బాహువును ప్రతి ఒక్కనికొరకు చాపియున్నారు.

తమ జీవితంలోని ఆయనకు ఎన్నడూ ప్రవేశమియ్యనివారిని ఆయన ఆహ్వానిస్తున్నారు. "మనుష్యులందరు రక్షణపొంది సత్యమునుగూర్చిన అనుభవ జ్ఞానముగలవారై యుండవలెనని" ఆయన యిచ్ఛయించుచున్నారు (1 తిమోతి 2:4). ఆయనయందు నీకు విశ్వాసముంటే, నీవు "క్రీస్తులోనికి" బాప్తిస్మం పొందవచ్చు, అలాగున "నీవు క్రీస్తును" ధరించుకొనవచ్చు (గలతీ. 3:26, 27). నీవు ఆయనలో భాగమైయుంటావు, మరియు ఆయన నీలో భాగమైయుంటారు!

ఏదియెలాగున్నా, ప్రకటన 3:20లోని యేసు యొక్క ఆహ్వానము మొదటిగాను, ప్రధానంగాను లవొదికయవారివలె అక్కర లేనట్టు భావిస్తున్న దేవుని బిడ్డకు అనే సంగతిని దృష్టినుండి తొలిగించుకొన కూడదు. క్రైస్తవులమైన మనము విషయాన్ని ఎరుగకుండగనే

క్రీస్తును మన జీవితాల్లోనుండి వెలుపల ఉంచి తలుపువేసే అవకాశముంది. నీ సొంత జీవితాన్ని చూచుకొనడానికి సమయం తీసికో: క్రైస్తవ్యం గూర్చి నీవు మరోసారి ఉత్సాహంగా ఉన్నావా? క్రీస్తుతో నీవెప్పుడైనా సన్నిహితంగా ఉన్నావా? గతంలో, ఆయన ప్రసన్నతను ఎక్కువగా గుర్తించియుంటావా? యేసు నేడు నీ హృదయ ద్వారమునొద్ద నిలిచి తట్టే అవకాశముందా? నీ దృష్టిని పొందడానికి ఈ పాఠం ప్రభువు మార్గమై యుండవచ్చు. నీ పరిచర్యలో నీవు నులివెచ్చగా మారినట్టయితే, నేడు నీవు మారుమనస్సు పొంది ఆయన యొద్దకు తిరిగి రమ్మని నా ప్రార్థన (అపో. 8:22; యాకోబు 5:16; 1 యోహాను 1:9).

నీ హృదయంలోనికి యేసును చేర్చుకొనవలసిన అవసరముంటే, నేను అది నీకొరకు చేయగలగాలనేది నా కోర్కె. మరణం కేవలం గుండె కొట్టుకునేంత దూరంలో ఉన్నప్పుడు జాగుచేసే స్త్రీ, పురుషులను చూస్తుంటే నా గుండె పగిలిపోతుంది. నేను నీ కొరకు ప్రభువుకు లోబడలేను గదా, కేవలం నీవు మాత్రమే ఆ నిర్ణయాన్ని తీసికోగలవు. నీవు యింతవరకు అది చేయకుంటే – నీవు వెంటనే – నీ పాపముల విషయమై మారుమనస్సు పొంది, ఆయనకు నీ జీవితాన్ని లోబరచుకో!

## ఉపదేశకులకు, సువార్తికులకు నోట్సు

లవొదికయమీద రెండవ పాఠానికి "అతి శ్రేష్ఠమైన వాగ్దానం" అని పేరు పెట్టవచ్చు. "రోగిష్ఠి సమాజం," "క్రీస్తును గూర్చి తీవ్రంగా ఉండు!" మరియు "మూయబడిన ద్వారముగల సంఘము" అనే యితర పేర్లు లవొదికయ సంఘానికి ఉపయోగింపవచ్చు. "అవివేకపు సంఘమని" దీన్ని Warren Wiersbe పిలిచాడు. వారు తమ పటుత్వాన్ని (3:16, 17), వారి విలువలను (3:17, 18ఎ), వారి దృష్టిని (3:18బి), మరియు వారి తెగువను పోగొట్టుకున్నారు (3:17–22).[26]

కొందరు ఏడు సంఘాల మీద బోధించినప్పుడు, "[స్థానిక సంఘానికి] ఉత్తరం అని ఒకదాన్ని జతచేస్తారు." నేనైతే, "ఇక్కడ ఉన్న సంఘానికి ప్రభువు ఉత్తరం వ్రాస్తే ఎలాగుంటుంది?" అని అంటాను. ఆలోచించడానికి శ్రోతలకు కొంచెం సమయం యిచ్చిన తరువాత,[27] ఆసియాలోని యేడు సంఘాల్లో ఉన్న బలాల, బలహీనతల కలయిక అనేక సంఘాల్లో ఉన్నట్టు నేను చూపుతాను. మరియు "ఈ స్థానిక సంఘం అందుకు మినహాయింపు కాదని" వివరిస్తాను. తరువాత, "ప్రభువు నేరుగా నాకే ఉత్తరం వ్రాస్తే, ఆయన నాకేమి చెప్పుతారు?" అని నేనంటాను. హాజరైన ప్రతి వ్యక్తిని వ్యక్తిగతమైన వర్తింపు పెట్టుకోమని నేను కోరతాను.[28]

## సూచనలు

[1]ఈ దృశ్యం ప్రతి యింటిలో ఆదర్శం కాకపోవచ్చు, అయితే కొన్ని యిండ్లలో యిది నిజం. విషయాన్ని అది అతిశయోక్తిగా చేసింది, శ్రోతల్లో ఎక్కువ మంది దీన్ని గ్రహించుతారు. [2]మా ప్రాంతంలో "కాళ్లు ఈడ్వడమంటే," పురోగమనాన్ని ఆటంకపరచే జాగు. మరియు వెనుదీయుట అని అర్థం. మీ ప్రాంతంలో ఆలాటి సామెత ఉండవచ్చు. [3]*Iliad* and the *Odyssey* అనే యితిహాసానికి ఈ యుద్ధమే అంశం. గ్రీకు కట్టుకథలలో ఈ విషయం దాఖలైనా, క్రీ.పూ. 12వ శతాబ్దంలోని నిజమైన చారిత్రక సంఘాలమీద యిది ఆధారపడినట్టు కన్పిస్తుంది. [4]Ulysses అనే లాటిన్ పేరు Odysseus అనే గ్రీకు పేరుకంటెను మనలో ఎక్కువమందికి తెలుసు. [5]దాన్ని ఆలాగున చేసికొన్న సంఘం, 1లో "దిగంబరుడు" అనే మాటమీదనున్న నోట్సు చూడు. [6]ఆత్మ సంబంధమైన ప్రతి ఆశీర్వాదమునకు క్రీస్తే మూలం (ఎఫెసీ. 1:3). [7]"నేను నీకు బుద్ధి చెప్పుచున్నాను" అనే మాటలు ఆశ్చర్యంగా ఉంటాయి! ఈ మహా విశ్వానికి ప్రభువైయున్న యేసు వారికి ఆజ్ఞాపించలేదు, వారికి సలహా యిచ్చాడు. ప్రభువు మనకు "సలహా యిచ్చినప్పుడు" మనం ఆయన మాట ఆలకించాలి, తప్పదు. [8]1 పేతురు 1:7 చూడు. [9]మత్తయి 19:21 చూడు. [10]The KJV has "clean and white."

[11]ఆత్మ సంబంధమైన గ్రుడ్డితనం చర్చకొరకు యోహాను 9:39–41 చూడు. [12]రోమా 4:1–5; ఎఫెసీ. 2:8, 9 వంటి లేఖన భాగాలు చూడు. [13]వర్తమాన కాలంలో ఈ ఆజ్ఞ ఉంది, కొనసాగించవలసిన పనిని సూచిస్తుంది. భవిష్యత్తులో కూడ ఆసక్తితో *కొనసాగండి, గతంలో మీరు నులివెచ్చని స్థితిలో కొనసాగించినట్టే.* [14]"మారుమనస్సు పొందు" అనేది aorist కాలంలో ఉంది, స్థిరంగా చేసే ఒకే కార్యం. [15]"ప్రేమకు" యిక్కడ *(philia)* అనే గ్రీకు పదం ఉపయోగింపబడింది. [16]"ప్రేమకు" క్రొత్త నిబంధనలో ఎక్కువ సాధారణంగా ఉపయోగించే పదం ఈ భాగంలో వినియోగింపబడింది. అయితే దాని ప్రాథమిక అర్థం మాత్రం ప్రకటన 3:19లో ఉన్నదే. [17]ఈ భాగం సామెతలు 3:12నుండి కోట్ చేస్తుంది, కీర్తనలు. 119:75ను కూడ సూచింపవచ్చు. [18]వర్తమాన కాలం ఉపయోగింపబడింది. యేసు తట్టుతునే ఉన్నారు. తట్టడం పిలవడమనే సింబాలిజమ్ ("నా స్వరము విని" అనేదానిలో యిమిడియుంది) మన జీవితాల్లోనికిని, హృదయంలోనికిని ఆహ్వానింపబడడానికిని ఎంతో తీక్షణంగా యేసు ఉన్నట్టు సూచిస్తుంది. యేసు ఎలా తట్టుతూ పిలుస్తున్నారో శ్రోత తెలిసికొనగోరితే, ఈ లేఖనం అతనికి ఉపకారం చేస్తుంది: "పరిస్థితుల ద్వారా ఆయన తట్టుతున్నాడు, తన వాక్యం ద్వారా ఆయన పిలుస్తున్నారు." [19]యోహాను 14:23 చూడు. [20]"భోజనము చేయుదము" అని తర్జుమా చేయబడిన గ్రీకు పదం తీరికగా, తొందరపడకుండ భోజనం చేయడాన్ని సూచిస్తుంది.

[21]"పరలోకపు భోజన విందు" కూడ యిందు గుప్తం చేసియుండవచ్చు. (లూకా 22:30; ప్రకటన 19:9 చూడు.) [22]ఆయన పిలుపును వారు అలక్ష్యం చేసినట్టయితే, తీర్పు వేచియుంది. యాకోబు 5:9 చూడు, అక్కడ యేసు వాకిట నిలిచిన న్యాయాధిపతిగా చిత్రింపబడ్డారు. [23]ఆయన అనుభవించిన దాన్ని మించి వారేమి అనుభవించవలసిన అవసరం లేదని ప్రభువు ఉద్ఘాటించారు. ఆయన మరణాన్ని ఎదుర్కొని జయం పొందారు. "నీవు సిలువను భరించకపోతే, కిరీటం ధరించలేవు" అనే మాటలు పాటలో ఉన్నాయి. [24]తన పునరుత్థానం ద్వారా యేసు తన సిలువను జయించారు. అటు తరువాత ఆయన పరలోకమునకు ఆరోహణుడై దేవుని కుడిపార్శ్వమున ఆసీనుడైయున్నారు (అపొ. 2:30–36). [25]క్రైస్తవులు క్రీస్తుతో ఏలుబడి చేస్తారనేది ప్రకటన గ్రంథంలోని గొప్ప సత్యం. తన రాజ కుటుంబంలో భాగంగా నేడు ఆయనతో మనం ఏలుబడి చేస్తాం (1:6; 5:10; రోమా 8:17; ఎఫెసీ. 2:6 చూడు). మరణంవరకు నమ్మకమైనవారు ఆయనతో "యుగయుగములు" రాజ్యం చేస్తారు (22:5; 2 తిమోతి 2:12 చూడు). [26]Wiersbe, 579-81. [27]క్లాసు పరిస్థితిలో జవాబు చెప్పే అవకాశాన్ని విద్యార్థులకు యివ్వవచ్చు. [28]వ్యక్తిగతమైన లోపాలకంటె స్థానిక సంఘ లోపాలను చూపించ ఎక్కువ మంది యిష్టపడతారు.

---

## రివ్యూ మరియు చర్చకొరకైన ప్రశ్నలు

1. ప్రభువు సంఘంలోని స్థానిక సంఘాలు వ్యక్తిగతంగా సమస్యలుగలవై యున్నాయా? ఎందుకు? అందును బట్టి మనం సంఘాన్ని ప్రేమించకూడదని అర్థమా?
2. 3:18లో "అగ్నిచే పుటమువేయబడిన బంగారము" అని యేసు అంటున్నదేమి?
3. "తెల్లని వస్త్రము"లేవి?

4. “కాటుక” అంటే ఏమిటి?
5. ఆత్మ సంబంధమైన ఈ వస్తువులను “కొనుట” అనేది ఏ భావంతో?
6. 3:19 ప్రకారం, ఈ సంఘాన్ని యేసు ఎందుకు గట్టిగా ఖండించుతున్నారు?
7. “తన ఆత్మకు అపాయకరమైన తప్పు ఒకనిలో చూచియు మౌనంగా ఉండిపోవడం ప్రేమకలిగి యుండడం కాదు, ప్రేమ లేకపోవడమే” ఈ ప్రతిపాదనతో నీవు సమ్మతిస్తావా? అసమ్మతిస్తావా?
8. 3:20లో మాట్లాడిన “తలుపు” ఏది?
9. హృదయంలోను, జీవితంలోను యేసును వెలుపల ఉంచడం దేవుని బిడ్డకు సాధ్యమేనా? నులివెచ్చగా నుండడంవలన లవొదికయవారు అలా చేశారు. యేసును మన జీవితాల్లోనుండి బయటపెట్టే యితర మార్గాలేవి?
10. యేసును వెలుపట ఉంచినట్టు మనం కనుగొనియుంటే, ఆయన్ను తిరిగి లోపలికి రానివ్వడం ఎలా?
11. జయించువారికి 3:21లో యేసు వాగ్దానం చేసిందేమి?